# పత్రికా ప్రకటన

తేది.27.07.2017.

# ఇళ్ళ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు పాత నేరస్థుల అరెస్ట్

## *మొత్తం సుమారు రూ. 25 వేల చోరీ సొత్తు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.27.07.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఆటోనగర్ బస్‌టెర్మినల్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో బావ బావమర్దులైన ఇద్దరు నిందితులు కలసి గన్నవరం మరియు పాయకాపురంలలో రెండు ఇళ్ళలో పగటి సమయంలో దొంగతనం చేసినట్లు వెల్లడవడంతో, వీరిని అరెస్ట్ చేసి రూ.25 వేల చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. పాత నేరస్థులైన ఇద్దరు నిందితులు తాళాలు వేసి ఉన్న ఇళ్ళను గమనించి తాళాలు పగులగొట్టడం ద్వారా లేదా నేరం చేయాలనుకున్న ఇంటి బయట పెట్టిన తాళాలతో లోనికి ప్రవేశించి దొంగతనాలు చేశారు.

విజయవాడ పటమటకు చెందిన బత్తుల శ్రీను (20) మరియు అదే ప్రాంతానికి చెందిన తమ్మిశెట్టి బాలఏసు అలియాస్ నల్లోడు (25) ఇద్దరు బావ బావమర్దులు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన ఇద్దరు నిందితులు సులబంగా డబ్బు సంపాదించేందుకు దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. ఇద్దరు పాత నేరస్థులు కాగా వీరిలో శ్రీనుపై పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో 6, పటమట పోలీస్‌స్టేషన్ 1 మరియు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో 1 కేసు నమోదవగా బాలఏసుపై పటమట పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులున్నాయి.

గతంలో చేసిన నేరాలకు సంబంధించి జైలుకు వెళ్ళిన ఇద్దరు బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి నేరాలు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఇద్దరు కలసి ది.24.5.17న గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధి పంచాయితీ కార్యాలయం సమీపంలో ఒక ఇంటి తాళాన్ని పగులగొట్టి దొంగతనం చేయడం జరిగింది. అలాగే ది.12.6.17న పాయకాపురం సుందరయ్య నగర్ వద్ద తాళం వేసి ఉన్న ఒక ఇంటిని గమనించి వరండాలో ఒక ప్రదేశంలో పెట్టిన ఇంటి తాళం చెవితో తలుపులు తెరచి దొంగతనం చేశారు.

ఈ నేపథ్యంలో ది.27.07.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నగదు మరియు ఇతర చోరీ సొత్తు మొత్తం కలిపి రూ.25 వేలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --